

ఒకరి కాలి కింద బానిసలా నీచంగా బతికే బదులు...
లేచి నిలబడి ప్రాణం విడిచి పెట్టడం మేలు...
- చే గువేరా


# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 | సంచిక : 08 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 30-08-2020 ) | పేజీలు : 8

janaswaramNEWS 9642067900


## అయిన వాళ్ళే అంత్యక్రియలకు చేయకపోవడంతో జనసైనికులే అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నా జగ్గయ్యపేట జనసైనికులు



జగ్గయ్యపేట ( జనస్వరం ) : పెనుగంచిప్రోలు మండలం పెనుగంచిప్రోలు గ్రామం లో స్థానిక పంచాయితీ ఆఫీస్ కి ఎదురుగా ఉన్న ఒక ఒంటరి కుటుంబంలో తల్లి కొడుకు తల్లి 80 ఏళ్ళ వృద్ధురాళ్లు కొడుకు నాగేశ్వరావు రోజువారీ కూలి పనులకు వెళ్తు కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. దురదృష్టవశాత్తు శుక్రవారం సాయంత్రం ద్విచక్ర వాహనం మీద నుండి క్రిందపడిపోయి మరణించడం జరిగింది. తల్లి వృద్ధురాలు కావడంతో ఆమె నిస్సహాయ స్థితిలో ఉండిపోయింది. ( వివరాలు 4 లో )


## బాధితులని పరామర్శించి, నిందితులని శిక్షించాలని కమీషనర్ ను కోరిన జనసేన భీమిలి ఇంచార్జ్ సందీప్ పంచకర్ల



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గంలోని నిడిగట్టు పంచాయతీ నేరెళ్ళవలసకు చెందిన జనసేన కార్యకర్త శ్రీ మూగి ప్రసాద్, బీజేపీ కార్యకర్త శ్రీ మూగి శ్రీనివాస్ లపై వైసీపీ నాయకుడు ఊళ్ళ చిన్నా హత్యాయత్నానికి పాల్పడ్డారు. బాధితులు తీవ్ర గాయాలతో కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు. బాధితులని జనసేన భీమిలి ఇంచార్జ్ సందీప్ పంచకర్ల గారు (వివరాలు 5 లో )

# వేడుకలకు దూరంగా... కరోనా బాధితులకు అండగా...

### జనసేన అధినేత జన్మదిన సందర్భంగా అన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కలిపి 421+ ఆక్సిజన్ సిలెండర్లును అందించిన దేశీయ, ఎన్నారై జనసైనికులు



జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పుట్టిన రోజు వారోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని 13 జిల్లా హెడ్ క్వార్టర్స్ లోని ప్రభుత్వ కోవిడ్ ఆస్పత్రులకు ఆక్సిజన్ సిలిండర్లు, నార్మల్ వెంటిలేటర్లను ఉచితంగా అందించే కార్యక్రమం చేపట్టడం జరిగింది. కరోనా కోరల్లో చిక్కుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

న్యూస్ ( జనస్వరం ) : ప్రస్తుతం ప్రపంచం మొత్తం కరోనా బారిన పడింది. చాలా మంది కరోనా మహమ్మారి సోకి తగిన ఆక్సిజన్ అందక ప్రాణాలు కోల్పోయిన వారు ఎందరో ఉన్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా సరైన ఆక్సిజన్ సిలెండర్లు ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో లేవు. ఈ విషయం జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి వచ్చింది. అల్లాడిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ఆక్సిజన్ సిలిండర్ల కొరత కారణంగా అనేక మంది పౌరులు తమ విలువైన ప్రాణాలను కోల్పోయిన దుర్ఘటన జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారి మనసును తీవ్రంగా కలిచివేసింది. జనసైనికులు అందరూ కూడా రాష్ట్రంలోని కోవిడ్ ఆసుపత్రులలో ఉన్నటువంటి ఆక్సిజన్ సిలిండర్ కొరత ( వివరాలు 4 లో )

## కళాకారుల ఆవేదన ప్రభుత్వానికి వినిపించదా ? : బొలిశెట్టి సత్యనారాయణ



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖపట్నం జిల్లాలోని 2600 మంది నృత్య కళాకారుల ఆకలి వేదనలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య నారాయణ గారు ఆవేదన వ్యక్తం చేశారు. నృత్యాన్నే ఆధారంగా చేసుకొని బతుకుతున్న కొందరికి ఈ కరోనా మహమ్మారి వల్ల జీవానాధారం కోల్పోయారు. అన్ని రంగాల వారిని ఆదుకుంటాం అని చెప్పిన ప్రభుత్వం ఈ కళాకారులను ఎందుకు ఆదుకోవడం లేదని ప్రశ్నించారు. ఆకలితో అలమటిస్తున్న ఆ కళాకారులు గతంలో మే నెలలో ఎంపీ విజయసాయి రెడ్డి గారిని కలసి తమ వినతిని అందించగా, ఆయన ఇదే విషయమై మే 26న మంత్రి ముత్తంశెట్టి లేఖ రాశారు. ఇది జరిగి మూడు నెలలు అయినా ( వివరాలు 5 లో )

## జనసేనాని జన్మదిన వారోత్సవాల సందర్భంగా చేనేత కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ



ఎచ్చర్ల ( జనస్వరం ) : జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా ఎచ్చర్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ద్వారా చేస్తున్న జన్మదిన వారోత్సవాల్లో భాగంగా ఎచ్చర్ల పట్టణములో పేద చేనేతకారులకి నిత్యావసర సరుకులు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకురాలు శ్రీ కాంతి గారు మాట్లాడుతూ అధ్యక్షుల వారి పిలుపు మేరకు, కరోనా సమయంలో ( వివరాలు 5 లో )

## కదిరి జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు




కదిరి ( జనస్వరం ) : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని అందులో భాగంగా ఈరోజు కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో జనసేన పార్టీ ఆల్ నియోజకవర్గం టీమ్ సభ్యులు లక్ష్మణ్ అశోక్ ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దీనికి దీనికి అతిథిగా పార్టీ ఇన్చార్జ్ భైరవ ప్రసాద్ హాజరయ్యారు. జనసేన పార్టీ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటారని దానిలో భాగంగా చెట్లు నాటడం, రక్తదానం (మిగతా వివరాలు 4లో)

## నీట మునిగిన శనగ పంట... రైతులను ఆదుకోవాలని కోరుతున్న నెల్లూరు జనసేన నాయకులు



నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు జిల్లా దగదర్తి మండలం మనుబోలు పాలెం గ్రామంలో నీట మునిగిన శనగ పంట అకాల వర్షాల కారణంగా మూడు వంతులు పంట నీట మునిగి ఎందుకు పనికిరాకుండా పోయింది. నీట మునిగిన పంటను రైతులకి బయటికి తీసి కూలీలు చెల్లించే దానికి కూడా కష్టంగా మారింది. మిగిలిన కొద్ది పంటను అమ్మ జూపగా దళారులు అడిగే ధరలు చూసి రైతులు గుండెలు ( మిగతా వివరాలు 5 లో )





వేడుకలకు దూరంగా...
కరోనా బాధితులకు అండగా...
జనసేన అధినేత జన్మదిన సందర్భంగా అన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కలిపి 421+ ఆక్సిజన్ సిలెండర్లును అందించిన దేశీయ, ఎన్నార్ఐ జనసైనికులు
26 చిత్తూరు
40 కర్నూలు
18 గుంటూరు
15 అనంతపురం
45 కృష్ణా
12 శ్రీకాకుళం
21 నెల్లూరు
19 విజయనగరం
35 పశ్చిమ గోదావరి
11 ఖతార్
37 తూర్పు గోదావరి
7 ఆస్ట్రేలియా
21 విశాఖపట్నం
7 గల్ఫ్
25 ప్రకాశం
8 కువైట్
21 కడప
10 UK
43 ఇతర
421+
ఓడిపోయాము అంతే ...!
ఆగిపోలేదు ఇంకా....
49వ జన్మదిన రోజు జరుపుకుంటున్న మా జనసేనానికి
మన జనస్వరం నుంచి హార్థిక శుభాకాంక్షలు...
www.janaswaram.com

## సంపాదకీయం

( 23 ఆగష్టు ) గత వార సంచిక తరువాయి

**చట్టంపై అవగాహనా రాహిత్యం:**

వరకట్న నిషేధ చట్టం, గృహ హింస చట్టం, పనిచేసే చోట లైంగిక వేధింపుల నిరోధక చట్టం, భ్రూణ హత్యల నియంత్రణ చట్టం లాంటివి ఎన్ని వచ్చినా వాటిపై ఇప్పటికీ ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో అవగాహనే లేదు. దీనివల్ల తమకు జరిగిన, జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కోలేకపోతున్నారు. నేరాలకు పాల్పడుతున్నవారికి కూడా ఇటువంటి చట్టాలపై అవగాహన ఉండట్లేదు. నిర్భయ చట్టం వచ్చాక కూడా దేశంలో వందల కొద్దీ కేసులు నమోదవ్వడం దీనికి నిదర్శనం.

**చట్టం అమల్లో జాప్యం:**

మహిళలకు సంబంధించి ఇప్పటికే అనేక చట్టాలు వచ్చాయి. వరకట్న నిషేధిత చట్టం వచ్చినా అది అమలుకు నోచుకోలేదు. ఇలా అనేక చట్టాలు వచ్చినా వాటి అమలు జరగడం లేదు. చట్టాలు రావాలి. అందుకు అనుగుణంగా ప్రభుత్వం, ప్రజలు మారాలి. చట్టాన్ని సరిగా అమలు చేసే యంత్రాంగం, చట్టం స్ఫూర్తిగా నడిచే అధికారులు ఉండట్లేదు. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నిర్భయ కేసులో ఒక బాల నిందితుడికి మూడేళ్ల శిక్షపడటం చట్టపర లొసుగుల ఫలితమే.

**పోలీసుల వైఖరి:**

నేరానికి పాల్పడిన వాడిని వెంటనే వెతికి పట్టుకొని కోర్టులో హాజరు పరచాలి. కానీ, పోలీసులే నేరాలు చేస్తున్నారు. అందుకే నేరస్తులు భయపడడం లేదు. లోపభూయిష్టమైన విచారణ విధానాలు, తగిన సాక్ష్యాలు సేకరించలేక పోలీసులు చేతులెత్తేస్తుండటంతో నిందితులు శిక్షల బారి నుంచి సులభంగా తప్పించుకోగలుగుతున్నారని కేంద్ర హోంశాఖ వర్గాలు వాపోతున్నాయి. అత్యాచారం కేసుల్లో పోలీసులు తగిన విధంగా స్పందించడం లేదన్న విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నవే. ఈ దేశంలో చట్టంతో, పోలీసులతో మొత్తం మారిపోతుందనుకోవడం అవివేకం. ప్రభుత్వాలు సైతం శిక్షలను పకడ్బందీగా అమలు చేయాలి.

**రాజకీయ పలుకుబడి:**

మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు, భౌతిక దాడులకు పాల్పడే నిందితులను సమాజం నుంచి వెలేస్తారని తెలిసినా దాడులకు పాల్పడుతున్నారు. దీనికి కారణం సదరు నిందితులకు రాజకీయ పలుకుబడి ఉండడమే. దాంతో కేసును ఎలాగైనా కప్పి పుచ్చవచ్చనే దురుద్దేశంతో దాడులకు వెనుకాడడం లేదు.

**శాసనకర్తలే కళంకితులు:**

దేశవ్యాప్తంగా వివిధ పార్టీల తరపున ఎన్నికైన 369+ మంది MP, MLAలపై అత్యాచార కేసులు నమోదైనట్టు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారని ప్రజాస్వామ్య హక్కుల సంస్థ వెల్లడించింది. దేశంలోని మహిళలకు ఆయా పార్టీలు ఇచ్చే గౌరవం ఎలాంటిదో దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు. రక్షణ కల్పించాల్సిన పాలకుల స్థానంలో భక్షించే కీచకులున్నారని మరోసారి తేటతెల్లమైంది. అత్యాచార కేసుల్లో నిందితులుగా పరిగణించి, కోర్టు విచారిస్తున్న ఆరుగురు ప్రముఖులకు వివిధ పార్టీలు టికెట్లు ఇచ్చాయి. వారంతా ప్రస్తుతం శాసన సభల్లో కొనసాగుతున్నారు.

న్యాయమూర్తుల సంఖ్యను పెంచడం, Fast Track కోర్టులను ఏర్పాటు చేసి బాధితురాలికి న్యాయాన్ని అందించాలని కమిటీ సూచించింది. ఎంత కఠినమైన శిక్ష పడింది అనే దాని కంటే ఆ శిక్షలు ఎంత వేగంగా పడ్డాయన్నది కీలకం.

# మానభంగాల మహాభారతం - 2



**పాలనా వైఫల్యంతో పెరిగిన నేరాలు:**

జస్టిస్ వర్మ కమిటీ అభిప్రాయంలో మహిళలపై అత్యాచారాలు పెరగడానికి ప్రధాన కారణం ప్రభుత్వ పాలనా వైఫల్యం, పోలీసుల స్పందనా రాహిత్యం. లింగ వివక్షతను రూపుమాపడంతో పాటు మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలు రూపొందించినా అమలు విషయంలో ప్రభుత్వ పాలనా యంత్రాంగం అవసరమైన శ్రద్ధ చూపడం లేదు. అత్యాచారాలకు గురైన మహిళలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేస్తే పలు సందర్భాల్లో పోలీసులు కేసులను నమోదు చేసుకోవడం లేదని, అభ్యంతరకర ప్రశ్నలతో వేధిస్తున్నారన్న విమర్శను ఈ కమిటీ ప్రధానంగా పరిశీలించింది.

**అత్యాచారాలు, లైంగిక వేధింపులు-సామాజిక సమస్య:**

మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపుల సమస్య కేవలం పాలనాపరమైన, న్యాయపరమైన సమస్య మాత్రమే కాదు. సామాజిక సమస్య కూడా. సామాజికంగా ఎంతో పురోగతిని సాధించామని చెప్పుకొనే భారతీయ సమాజంలో నేటికీ లింగ వివక్షత కొనసాగుతూనే ఉంది.

**చట్టాలను నిజాయితీగా, సమర్థవంతంగా అమలు చేయాలి:**

మహిళల భద్రతను, గౌరవాన్ని కాపాడటానికి ప్రస్తుతం ఉన్న చట్టాలను మరింత సమర్థవంతంగా, చిత్తశుద్ధితో అమలుచేస్తే సరిపోతుందని, ప్రస్తుతం ఉన్న చట్టాలు సరిపోతాయని, ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా కొన్ని మార్పులను చేయాలని కమిటీ సూచించింది.

**సత్వర న్యాయం -చాలినంత న్యాయ సిబ్బంది:**

భారత రాజ్యాంగ ప్రకరణ 21 ప్రకారం ప్రజలందరికి ఆత్మగౌరవంతో జీవించే హక్కు ఉంది. సత్వర న్యాయాన్ని ఇందులో అంతర్భాగంగానే చూడాలి. చట్టం పటిష్టతకు, ఆశించిన ప్రభావాన్ని చూపేందుకు, ఉల్లంఘనకు గురికాకుండా ఉండేందుకు కూడా సత్వర న్యాయం అవసరం. దీనికి ఉన్న ప్రధాన ప్రతిబంధకం న్యాయస్థానాల్లో కేసులు చాలా కాలంగా పేరుకుపోయి ఉండటమే. ఈ పరిస్థితి మెరుగవాలంటే సరిపడ న్యాయ సిబ్బందిని అందుబాటులో ఉంచాలి. మౌలిక వసతులను కల్పించి కొన్ని వ్యవస్థాగత మార్పులు చేపట్టాలి. అందులో భాగంగా దశలవారీగా

**మరణశిక్ష సమర్థనీయం కాదు:**

ఢిల్లీలో నిర్భయ సామూహిక అత్యాచార ఘటన అనంతరం ఇటువంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే దోషులకు మరణ శిక్ష విధించాలని పౌర సమాజం సూచించింది. అయితే మరణశిక్ష సమస్యకు పరిష్కారం కాదని, నేర తీవ్రతను బట్టి 7 ఏళ్ల నుంచి యావజ్జీవం వరకు విధించాలని, వైద్య ఖర్చులను వసూలు చేయాలని కమిటీ సూచించింది. కానీ తాజా చట్టంలో కనీసం 20 ఏళ్లు జైలు శిక్ష విధించాలని, ఒకవేళ బాధితురాలు మరణించినా లేదా సాధారణ జీవితం గడిపే పరిస్థితి లేకపోయినా నేరస్థుడికి మరణశిక్షను విధించవచ్చని పొందుపరిచారు.

**లైంగిక వేధింపులు-బెదిరింపులు:**

అనుమతి లేకుండా లైంగిక దురుద్దేశాలతో ముట్టుకోవడాన్ని నేరంగా పరిగణిస్తూ దీనికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించాలని సూచించింది. వేధించే ఉద్దేశంతో అశ్లీల సంభాషణలు, సంకేతాలివ్వడం వంటివి లైంగికపరమైన బెదిరింపుల కిందకు వస్తాయని వీటికి ఏడాది కఠిన శిక్షతోపాటు జరిమానా కూడా వేయాలని సిఫార్సు చేసింది. తాజా చట్టంలో వీటిని పొందుపరిచారు.

**నగ్న చిత్రాలు (Voyeurism), వెంటాడటం (Stalking):**

అశ్లీల చిత్రాలు, వీడియోలు తీయడానికి ప్రయత్నించడం మొదలైన నేరాలకు 1 నుంచి 3 ఏళ్ల వరకు జైలు శిక్షతోపాటు వీటిని నాన్ బెయిలబుల్ కేసులుగా పరిగణించారు. తరచూ వెంటాడి వేధించడం, తనకు ఇష్టం లేకపోయినా మాట్లాడేందుకు ప్రయత్నించడం, ఈమెయిల్స్, కదలికలపై నిఘా పెట్టడం, ఇటువంటి చర్యలను వర్మ కమిటీ ప్రత్యేక నేరాలుగా పరిగణించి 1 నుంచి 3 ఏళ్ల కారాగారం విధించాలని సూచించింది. రెండోసారి ఇటువంటి చర్యలకు పాల్పడితే యావజ్జీవ శిక్ష విధిస్తారు.

**బలవంతం చేస్తే భర్త కూడా నేరస్థుడే:**

వైవాహిక బంధంలోనైనా భాగస్వామి ఇష్టానికి వ్యతిరేకంగా లైంగిక సుఖాల కోసం బలవంతం చేస్తే నేరస్థులుగానే పరిగణించాలని వర్మ కమిటీ సిఫార్సు చేసింది. వైవాహిక అత్యాచారం పై చట్టాల్లోని నిర్వచనాన్ని సరిదిద్దాలని సూచించింది. భార్యపై భర్తకు సర్వ హక్కులు అనే భావనకు స్వస్తి పలకాలని కమిటీ సిఫారసు చేసింది.

**చికిత్స నిరాకరిస్తే ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తప్పవు:**

అత్యాచార బాధితురాలికి సమీపంలోని ఏ ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రి చికిత్స నిరాకరించడానికి వీలు లేదు. పోలీసులకు సమాచారం అందిస్తూనే చికిత్స ఆరంభించి, ఉచితంగా సేవలందించాలి. ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లండని తప్పించుకోవడానికి వీల్లేదు. చికిత్స నిరాకరించడం నేరం అవుతుంది. అటువంటి ఆస్పత్రి నిర్వాహకులకు, విధుల్లో ఉన్న సిబ్బందికి ఏడాదిపాటు జైలుశిక్ష విధించే అవకాశం ఉంటుంది. అదేవిధంగా కేసు నమోదు చేయడంతోపాటు బాధితురాలి వాంగ్మూలాన్ని మహిళా అధికారి సమక్షంలో నమోదు చేయాలని, వీడియో ద్వారా చిత్రీకరించాలని చట్టంలో పేర్కొన్నారు.

**ఆత్మరక్షణార్థం చేసే హత్య నేరంగా పరిగణించరాదు:**

మహిళలపై పెరుగుతోన్న పలు రకాలైన లైంగిక అత్యాచారాలను ఎదుర్కోవడానికి తమను తాము రక్షించుకునే పరిస్థితి ఉండాలి. అత్యాచారానికి పాల్పడే వ్యక్తిని బాధితురాలు హత్య చేస్తే దాన్ని ఆత్మ రక్షణ హక్కుగా గుర్తిస్తూ ఐపీసీ సెక్షన్ 100 ను సవరించాలని సూచించింది.

**బాల నేరస్థుల నిర్ధార వయసులో మార్పు అవసరం లేదు:**

అంతర్జాతీయ ప్రమాణాలను అనుసరించి 18 ఏళ్లలోపు వయసున్న వారిని బాల నేరస్థులుగా పరిగణిస్తున్నారు. నిర్భయ అత్యాచారం కేసులో నిందితుల్లో ఒకడు బాల నేరస్థుడు. ఆమె తీవ్రంగా గాయపడటానికి ఇతను ముఖ్య కారకుడు. అతి క్రూరంగా హింసించి, పైశాచికంగా లైంగికదాడికి పాల్పడటం బాల నేరం అవుతుందా అనే చర్చ జరిగింది. కాబట్టి వయసును తగ్గించాలని పౌర సమాజం డిమాండ్ చేసింది.

**నిర్భయ చట్టం:**

ఇండియన్‌పీనల్‌కోడ్ (IPC), కోడ్‌ఆఫ్ క్రిమినల్‌ప్రొసీజర్(CPC), ఇండియన్‌ఎవిడెన్స్ యాక్ట్, లైంగిక అత్యాచారం నుంచి పిల్లలను రక్షించే చట్టం తదితరాలను సవరించి నేర న్యాయ (సవరణ) చట్టం -2013 చేశారు. ఈ చట్టం కింద సాధారణంగా అత్యాచార నిందితులకు 20 ఏళ్ల శిక్ష విధిస్తారు. రెండోసారి అత్యాచారానికి పాల్పడితే జీవిత ఖైదు విధిస్తారు. Eve teasing పై కఠిన శిక్షలు అమలు చేస్తారు. ఇతరుల శృంగారాన్ని రహస్యంగా చూసినా నేరంగా పరిగణిస్తారు. పరస్పర అంగీకార శృంగార వయస్సు 18 ఏళ్లుగా నిర్ధారించారు. మహిళలపై నేరాలకు పాల్పడే ప్రభుత్వ అధికారులు, పోలీసులు, రాజకీయ నాయకులు, ఆర్థికంగా పలుకుబడి గల వ్యక్తులను కూడా ఈ చట్టంలోని సెక్షన్ 367 కింద శిక్షిస్తారు. చట్టాన్ని మాత్రం చాలా పకడ్బందీగా రూపొందించారు.

( సమాప్తం )

by
చంద్ర శేఖర్
(ట్విట్టర్)
@chandrasekarJSP

## వేడుకలకు దూరంగా, బాధితులకు అండగా...

( మొదటి పేజీ తరువాయి )

విషయాన్ని గమనించి ఈ సంవత్సరం జనసేనాని పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆక్సిజన్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయాల్సి ఉన్నామని అన్నారు. అనుకున్నదే తడవుగా జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు వారోత్సవాల మొదటి రోజునే రాష్ట్రంలోని 13 జిల్లాల హెడ్ క్వార్టర్స్ లో ఉన్న ప్రభుత్వ కోవిడ్ ఆసుపత్రులలో ఒకే రోజు ఒకే సమయాన 421+ ఆక్సిజన్ సిలిండర్లు, నార్మల్ వెంటిలేటర్ లను ఉచితంగా అందజేసారు. మేము చేసే ఈ చిరు సాయం కారణంగా ఎంతో విలువైనటువంటి ప్రజల ప్రాణాలు రక్షించబడడమే జనసేనానికి మేము అందించే పుట్టినరోజు కానుక అని అన్నారు. ఈ ఆక్సిజన్ యునిట్స్ ద్వారా తిరుపతి రుయా హాస్పిటల్ లో వైద్య సేవలు అందుకుంటున్న సామాన్య ప్రజానీకానికి మరిన్ని మెరుగైన సేవలు అందించబడతాయని సహృదయంతో ఆకాంక్షిస్తున్నామని అన్నారు.

శ్రీ పవన్ కళ్యాణ్ గారు అందించిన సేవా స్ఫూర్తి ఈ కార్యక్రమంలో ప్రతిఫలించింది. 13 జిల్లాల్లో మొత్తం 421+ యూనిట్లను జనసేన పార్టీ సమకూర్చింది. గురువారం ఆయా జిల్లా కేంద్రాలలోఉన్న ప్రభుత్వ కోవిడ్ఆసుపత్రులకు ఈ యూనిట్లను అందచేశాయి. విపత్కర పరిస్థితుల్లో వేడుకలకు దూరంగా.. కోవిడ్ బాధితులకు అండగా ఉంటాం అన్న నినాదంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జనసేన శ్రేణులు ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. ఆయా జిల్లాల పార్టీ నాయకులు, జనసేన శ్రేణులతో పాటు ఎన్.ఆర్.ఐ. జనసేన విభాగం, ఇతర రాష్ట్రాల్లో ఉంటున్న జనసైనికులు కూడా పెద్ద ఎత్తున ఆక్సిజన్ యూనిట్లు డొనేట్ చేశారు. వైసీపీ ప్రభుత్వం కోవిడ్ తో మృతి చెందిన వారికి రూ. 15 వేల పరిహారం ఇస్తే.. తాము కోవిడ్ బాధితులను బతికించేందుకు రూ. 10 వేలతో ప్రాణవాయువు అందిస్తామంటూ జనసేన నాయకులు నినదించారు. గురువారం ఉదయం 11 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టారు.

## వరద ముంపు బాధితులకి మేడిచర్ల రాము గారి ఆధ్వర్యంలో 500 ఆహార పొట్లాలను పంచిన రాజోలు జనసైనికులు



రాజోలు ( జనస్వరం ) : తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గం రామరాజులంక కి చెందిన మేడిచర్ల రాము గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ తరపున వరదముంపు బాధితులకు 500 పైగా ఆహార పొట్లాలను పంపిణీ చేయడం జరిగింది. మేడిచర్ల రాము మాట్లాడుతూ గత వారం రోజులుగా లంకప్రాంత ప్రజలు జలదిగ్బంధం లో ఉన్నారని, వారికి కనీస అవసరాలైన త్రాగునీరు, నిత్యావసర సరుకులు, పాలు, కరెంట్, పశువులకు దాణా లేక అనేక అవస్థలు పడుతున్నారని, అక్కడ ప్రజలు వారికి కనీస అవసరాలు కూడా ప్రభుత్వం తీర్చలేకపోయిందని, గత వారం రోజులుగా అంధకారం లో ఉన్నామని, కనీసం పసిపిల్లలకు పాలు లేక అనేక సమస్యలు ఎదుర్కొన్నామని వాపోయారని ఆ వరద బాధిత కుటుంబాలు అన్నాయి. రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే స్పందించి, వారికి తగిన న్యాయం చెయ్యాలని, పంట నష్టపోయిన వారికి ఆర్థిక సాయం చేయాలని, వరద ప్రభావిత ప్రాంత కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రెండు వేలరూపాయలు సరిపోదని, ప్రతి కుటుంబానికి కనీసం పదివేలు ఆర్థిక సహాయం చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మేడిచర్ల సతీష్ , మేడిచర్ల అయ్యప్ప , కాకర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అయిన వాళ్ళే అంత్యక్రియలకు చేయకపోవడంతో జనసైనికులే అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నా జగ్గయ్యపేట జనసైనికులు

( మొదటి పేజీ తరువాయి )

ఆ శవానికి అంత్యక్రియలు నిర్వహించడానికి ఆ తల్లి చుట్టుపక్కల ఉన్న స్థానికులను వేడుకుంది. ఎవరు ముందుకు రాలేదు, చివరికి స్థానికంగా ఉన్న నాయకులకు చెప్పిన ప్రయోజనం లేకపోయింది, చివరగా పంచాయితీ సిబ్బందిని బ్రతిమిలాడినా వారు సహకరించలేదు. ఈ విషయన్ని పెనుగంచిప్రోలు జనసేన పార్టీ నాయకులు చారి అందించిన సమాచారం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు వారి ఇంటివద్దకు చేరుకొని దగ్గరుండి శవాన్ని స్మశానానికి తీసుకెళ్లి దగ్గరుండి ఆ శవానికి దహన సంస్కారాలు నిర్వహించడం జరిగింది. తదుపరి ఆ తల్లిని ఓదార్చి జనసేన పార్టీ నీకు అండగా ఉంటుందని భోరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త బాడిశ మురళీకృష్ణ మాట్లాడుతూ దిక్కు లేని కుటుంబాలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని ఇలాంటి పరిస్థితి నియోజకవర్గంలో ఎక్కడ వచ్చిన సరే జనసేన పార్టీకి తెలియజేయమని వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాడిశ మురళీకృష్ణ, చారి, కొరపాటి గోపీచంద్, రామారావు, గోపి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తమ గ్రామానికి రోడ్డు వేయాలని అధికారులని విన్నవించిన ఇచ్ఛాపురం జనసైనికులు

ఇచ్ఛాపురం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం మండలంలో కేదారిపురం నుండి ముచంద్ర రహదారి చాలా దారుణమైన పరిస్థితుల్లో ఉందని గ్రహించిన జనసేన నాయకుడు తిప్పన దుర్యోధన రెడ్డి గారు సమస్యను ఇచ్ఛాపురం జనసేన పార్టీ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ సమస్యని ఇచ్ఛాపురం జన సేన పార్టీ సమన్వయకర్త దాసరి రాజు గారు M.P.D.O గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. దానికి M.P.D.O గారు సానుకూలంగా స్పందించి ఈ సమస్యనే ఆర్ అండ్ బి దృష్టికి తీసుకొని వెళ్లి వీలైనంత తక్కువ సమయంలోనే సమస్య పరిష్కారం చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం జనసేన నాయకులు దాసరి రాజు గారు, దుర్యోధన రెడ్డి గారు, శంకర్ రెడ్డి గారు రమేష్ గారు సంతోష్ గారు ,జన సైనికులు అఖిరా సాయి, రవి రెడ్డి మరియు ముచంద్ర కేదారిపురం బెన్నుగాపేట గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

## సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరుతున్న జగ్గయ్యపేట జనసైనికులు

జగ్గయ్యపేట ( జనస్వరం ) : కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఈ గుబ్బపుటక్క వలన పట్టణ ప్రజలు, అదే విధంగా సమీప చెరువు బజార్ ప్రజానీకం మరియు కార్ స్టాండ్ వారు ప్రతి ఒక్కరు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని ఈ గుబ్బపుటక్క వలన ప్రస్తుతం కరోనా ఎక్కువగా పట్టణంలో ప్రబలుతున్న వేళ దీని వలన వ్యాధులు సోకి కరోనా మరింత ఎక్కువగా ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని ఆయన తెలిపారు. అదే విధంగా గత వారం రోజులుగా పట్టణంలో కురిసిన భారీ వర్షం వలన ఈ గుబ్బపుటక్క ఇంకా ఎక్కువగా పేరుకు పోయి ఉండడంతో జనవాసాలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, తక్షణమే ఈ గుబ్బపుటక్క ని శుభ్రం చెపిచవల్సినదిగా మరియు డ్రైనేజి లను కూడా శుభ్రం చేయించాల్సిందిగా నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున కోరుచున్నాము అని ఆయన తెలిపారు.

## కదిరి జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు

( మొదటి పేజీ తరువాయి )

ఇలాంటి సేవా కార్యక్రమాలలో యువత పాలు పంచుకోవడం చాలా గర్వకారణం అని, దీనికి కారణమైన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. అలాగే ఈరోజు యువతను సామాజిక సేవా కార్యక్రమాల వైపు మళ్లించిన ఘనత కూడా ఒక్క మెగా ఫ్యామిలీకి దక్కుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు పాల్గొని రక్తదానం రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు నిజాం, మహేష్, గంగాధర్, పవన్, మురళి, బాలాజీ, వినోద్ కుమార్, జహీర్, అబ్బాస్, ఫిరోజ్ భాష, సోము తదితరులు పాల్గొన్నారు.

## పాల ఫ్యాక్టరీ ఫ్లై ఓవర్ మరమ్మతులపై నిర్లక్ష్యం తగదు : పోతిన మహేష్



విజయవాడ ( జనస్వరం ) : పాల ఫ్యాక్టరీ వద్ద గల చనుమోలు వెంకటరావు ఫ్లై ఓవర్ ను జిల్లా అధికారులు, విజయవాడ నగర కమీషనర్, దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ లు సందర్శించి, పరిశీలించి ఫోటోలు దిగారు కానీ మరమ్మత్తులు చేయడం మాత్రం మర్చిపోయారని జనసేన పార్టీ నాయకుడు పోతిన వెంకట మహేష్ ఆరోపించారు. పోతిన మహేష్ తదితరులు పాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న చనుమోలు వెంకటరావు ఫ్లై ఓవర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ ప్రతిరోజూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, లారీలు ఆటోలు, తిరగబడే ప్రమాదం ఉన్నా, ద్విచక్ర వాహనదారులకు నిత్యం యాక్సిడెంట్లు జరుగుతున్నా, అధికారులు గాని మంత్రి వెల్లంపల్లి గాని పట్టించుకోవడం లేదని, ఈ ఫ్లై ఓవర్ కు త్వరితగతిన మరమ్మత్తులు చేయించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. ఫ్లై ఓవర్పై పడిన పెద్ద పెద్ద గోతులు, ఐరన్ రోడ్లు బయటకు వచ్చినటువంటి ప్రదేశాల్ని మహేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ అధికారులు, అదేవిధంగా మంత్రి వెల్లంపల్లి వెంటనే స్పందించి ఫ్లై ఓవర్ కు రాబోయే రెండు రోజుల్లో మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు షేక్ అమీర్ భాషా, బొమ్మ రాంబాబు, తాజ్ నోత్, మైనర్ బాబు, పిల్లా వంశీ, శివ తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు గ్రామంలో పర్యటించిన పాలకొల్లు జనసేన ఇంచార్జ్ గుణ్ణం నాగబాబు



యలమంచిలి ( జనస్వరం ) : యలమంచిలి మండలం వరద ముంపు గ్రామమైన ఏనుగువానిలంక బాడవ గ్రామంలో నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ గుణ్ణం నాగబాబు గారు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ నీళ్లు ఎప్పుడో మనిషికి 5 పాకెట్ లు ఇచ్చారని, మళ్ళీ మా వైపు చూసినోడు లేరని, భోజనాలు కావాలంటే స్కూల్ దగ్గరకి రమ్మంటున్నారని, పీకల్లోతు నీటిలో పిల్లల్ని తీసుకుని ఎలా వెళ్లాలని ప్రశ్నిస్తే , వస్తే రండి లేకపోతే పోండి అని నిర్లక్ష్య ధోరణితో మాట్లాడుతున్నారని వాపోయారు. ఈ బాధలు నాగబాబు గారు వెంటనే మండల తహసీల్దారుకి ఫోన్ చేసి ఫోన్లో ప్రజల బాధలని వివరించి సత్వరమే ప్రజల అవసరాలను తీర్చాలని ఆదేశించారు.. వెంటనే గ్రామ సెక్రటరీతో మాట్లాడామని వెళ్తే ఆయన ఇంకా డ్యూటీకే రాలేదని తెలిసి ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా నాగబాబు గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వచ్చే వరదలను కట్టడి చెయ్యటంలోను, వరదలో ప్రజలని ఆదుకోవటంలోను ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. గత నాలుగు రోజులుగా ప్రభుత్వం పట్టించుకోకపోయినా జనసైనికులు సొంత డబ్బుతో గ్రామానికి రోజూ వాటర్ ట్యాంక్ ద్వారా వాటర్ సప్లై చేస్తున్నారని తెలిసి వారిని ఈ సందర్భంగా అభినందించారు.

## బాధితులని పరామర్శించి, నిందితులని శిక్షించాలని కమీషనర్ ను కోరిన జనసేన భీమిలి ఇంచార్జ్ సందీప్ పంచకర్ల

( మొదటి పేజీ తరువాయి )

వాలంటీర్ పై లైంగిక వేధింపులకు పాల్పడ్డ వ్యక్తిపై నిర్భయ కేసు నమోదు చేయాలి. మహిళలను కాపాడతామని వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన దిశ చట్టం ఏమైంది? నడిరోడ్డుపై హత్యయత్నానికి పాల్పడ్డ వ్యక్తిని అరెస్ట్ చేయకుండా ఉండటం వెనక ఎవరి ఒత్తిళ్ళు ఉన్నాయో భీమిలి ప్రాంత ప్రజలకు అర్థం అవుతోంది. పోలీసులు చట్టానికి బద్ధులై విధులు నిర్వర్తిస్తూ, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. అందుకు భిన్నంగా అధికార పక్షం కోసమే పని చేస్తామంటే న్యాయస్థానాల ద్వారా చట్టాన్ని పరిరక్షించుకుంటాం అని సందీప్ పంచకర్ల అన్నారు. జనసేన కార్యకర్త మీద దాడి చేసిన వైసీపీ నాయకుల మీద చర్యలు తీసుకోవాలని విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శ్రీ మనీష్ కుమార్ సిన్హా గారికి ఫిర్యాదు చేసిన జనసేన నాయకులు డా. సందీప్ పంచకర్ల, బీజేపీ నాయకులు విజయ సుందరపు గారు, తదితర జనసైనికులు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల ఆవేదన ప్రభుత్వానికి వినిపించదా? : బొలిశెట్టి సత్యనారాయణ

( మొదటి పేజీ తరువాయి )

మంత్రి గారి నుంచి, ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. బొలిశెట్టి సత్యనారాయణ గారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని, ఎంపీలని, ఎమ్మెల్యలని దయ్యబట్టారు. మూడు రాజధానులు కడతాం అని చెబుతున్న ప్రభుత్వం కళాకారుల ఆవేదనను పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఇది ఒక జిల్లా సమస్య మాత్రమే కాదు, రాష్ట్రం మొత్తం ఉందని అన్నారు. ఈ విషయం ఆయా మంత్రికి తెలియకపోవడం, తెలిసినా పట్టించుకోకుండా ఉండడం దారుణం అన్నారు. సదరు ఎంపీ ఇచ్చిన లేఖను పట్టించుకొని మంత్రిగారు ఇదంతా ఒక బూటకపు నాటకం అని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం మేలుకొని ఆయా కళాకారులకి తగిన సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ వెస్ట్రన్ డాన్సు వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు సంతోష్, గౌరవ అధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి ఝూన్సీ, గవర్నింగ్ బాడీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనాని జన్మదిన వారోత్సవాల సందర్భంగా చేనేత కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ

( మొదటి పేజీ తరువాయి )

పట్టణంలో పలు ప్రదేశాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించాము అని, అలాగే పేద చేనేతకారులకి నిత్యావసర సరుకులు అందించామని అన్నారు. వారికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆమె తెలిపారు. పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా ఈ సంవత్సరం ఆయన జన్మదిన వేడుకల్ని నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు తలపెట్టబోతున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎచ్చర్ల జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## వంశధార శివారు భూములకు నీరు అందించండి : జనసేన కణితి కిరణ్



టెక్కలి ( జనస్వరం ) : టెక్కలి జనసేన ఇంచార్జి కణితి కిరణ్ వంశధార ఈఈ శేఖర్ గారిని ఆయన ఆఫీస్ లో కలిసి వంశధార కాలువ నీరు అందకపోవడం వలన రైతులు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యలపై స్పందించి కాలువ శివారు భూములకు వెంటనే నీటిని విడుదల చేయమని కోరడం జరిగినది. వర్ష పాతం పై ఆధారపడే రైతులకు ఈ ఏడాది వర్షాభావం వల్ల వేసిన పంటలు ఎండిపోతున్నాయని, అక్కడక్కడ ట్యాంకర్లుతో పంటను నడుపుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈఈ గారు స్పందిస్తూ మరో 4 రోజుల్లో మరింత నీటిని విడుదల చేస్తామని చెప్పారు. రైతు పక్షపాతినని చెప్పుకొనే ఈ ప్రభుత్వము ఆగష్టు నెల చివర వరకు నీటిని అందించలేక పోవడం ఇది ప్రభుత్వ వైఫల్యమే అవుతుందని కణితి కిరణ్ అన్నారు. లష్కర్ వ్యవస్థలను ఈ ప్రభుత్వం ఉపయోగించక పోవడం కూడా ప్రభుత్వ వైఫల్యంగా కిరణ్ అన్నారు. శివారు భూములకు వెంటనే తగినంత నీరు విడుదల చేయక పోతే రైతుల తరపున టెక్కలి జనసేన పార్టీ ధర్నాకు దిగుతామని కణితి కిరణ్ ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకుడు నర్సిపురం శేఖర్, హరి, సాయి పాల్గొన్నారు.

## SC & ST సబ్ ప్లాన్ నిధులతో మౌలిక వసతుల కల్పన చేపట్టాలని కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వారికి వినతి పత్రం సమర్పించిన జనసేన నాయకులు



కడప ( జనస్వరం ) : కడప నగరం 18 డివిజన్ పరిధిలోని AL కాలనీ ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు పైబడినదని, ఈ కాలనీ వాసులు అందరూ దాదాపు షెడ్యూల్ తెగలకు చెందినటువంటి ప్రజలు అయినప్పటికీ వీరికి మురుగు కాలువలు, త్రాగునీరు, రోడ్లు, వీధిలైట్లు వంటి కనీస వసతుల ఏర్పాట్లు సంపూర్తిగా చేయబడలేదన్నారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత కార్పొరేషన్లో పంచాయతీల విలీనం జరిగి దాదాపు 15 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నిరుపేదలు అయినటువంటి షెడ్యూలు తెగలు నివసిస్తున్న ఈ కాలనీలో మౌలిక వసతులు పరిపూర్తిగా కల్పించకపోవడం అన్యాయమని జనసేన పార్టీ భావిస్తున్నదన్నారు. ఈఆధునిక యుగంలోకూడా కడప నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి ఈ ప్రాంతంలో నివసిస్తున్న షెడ్యూల్ తెగలకు చెందిన నిరుపేద ప్రజలు కనీస మౌలిక వసతుల కల్పన లేని కారణంగా మురికి నీరు, వర్షపు నీరు ప్రవాహంగా మారుతున్న నేపథ్యంలో అపరిశుభ్ర వాతావరణం మధ్య తమ పిల్లతో, వయసు మళ్ళిన వృద్ధులతో కలసి నివసిస్తూ అనేక మైనటువంటి విష జ్వరాల బారిన పడి సరైన వైద్యం చేయించుకోలేక సతమత మవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కనీస వసతుల లేమి కారణంగా షెడ్యూలు తెగలకు చెందిన ఈ ప్రజల వ్యధ నేపథ్యంలో వీరి జీవించే హక్కు హరించబడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన కమీషనర్ గారు SC & ST ప్రణాళిక నిధుల ద్వారా సత్వరం కాలనీలో మౌలిక వసతుల కల్పన చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నరు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి సాయి ప్రసన్న, 18వ డివిజన్ ఇంచార్జి అతి గారి నాగేంద్ర, నగర కార్యదర్శి K. సురేష్ బాబు, నాగరాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## 2018 పంట నష్టపరిహారం రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆలూరు జనసైనికుల ధర్నా




ఆలూరు ( జనస్వరం ) : కర్నూల్ జిల్లా ఆలూరు నియోజకవర్గ దేవనకొండ మండలం తీవ్ర కరువు నేపథ్యంలో 2018 సంవత్సరంలో దేవనకొండ మండలంను కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించింది. రెండు సంవత్సరాలు దాటిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం జాప్యం చేస్తూ రైతుల పట్ల నిర్లక్ష్యం పై జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇతర పార్టీలతో కలసి ధర్నా చేయడం జరిగింది.

## లింగాల మునేటి వంతెనను ఎత్తులో నిర్మించాలి : జనసేన మురళి

జగ్గయ్యపేట ( జనస్వరం ) : జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయ కర్త బాడిశ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో ఎగువన కురుస్తున్న కొద్దిపాటి వర్షాలకు కూడా వంతెన దిగువగా ఉండటం వలన వంతెన మునిగిపోయి వాహన రాకపోకలకు అంతరాయము ఏర్పడుతుంది దీని వలన ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం కలుగుతుంది. వర్షాకాలం వచ్చిందంటే స్థానికంగా ఉంటున్న ప్రజలు బయటకు రావాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కున బ్రతకవల్సివస్తుంది కావున అధికారులు సమగ్ర దృష్టి పెట్టి వంతెనను ఎత్తుగా నిర్మించాలని బాడిశ మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఏ. కొండూరులోనే డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి : జనసేన నాయకులు

తిరూవూరు ఏ. కొండూరు మండలం గిరిజన ప్రాంతమని ఇక్కడ ఎక్కువ మంది గిరిజనులు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ అనేక మంది చనిపోయారని అన్నారు. ఇక్కడ మంజూరైన డయాలసిస్ కేంద్రాన్ని తరలించడానికి ప్రజాప్రతినిధులు ప్రయత్నిస్తున్నారని ఆ ప్రయత్నాన్ని మానుకోవాలని అన్నారు. అన్ని మండలాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఏ.కొండూరు మండలంలోనే డయాలసిస్ కేంద్రాన్నీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డయాలసిస్ కేంద్రం తరలిపోకుండా కలిసికట్టుగా పోరాటం చేద్దామని అన్నారు. మేకల. డేవిడ్ మాట్లాడుతూ ఏ. కొండూరు మండలం మెట్ట ప్రాంతమని ఇక్కడ త్రాగే నీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉందని దీంతో కిడ్నీ వ్యాధి బారిన పడుతున్నారని అన్నారు. జనసేన పార్టీ నాయకులు మనుబోలు.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కొండూరు మండలంలో డయాలసిస్ కేంద్రంతో పాటు శాశ్వత పరిష్కారంగా కిడ్నీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని అన్నారు. జెట్టి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో మంజూరైన డయాలసిస్ కేంద్రాన్ని ఏ కొండూరు మండలంలోనే ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## నీట మునిగిన శనగ పంట... రైతులను ఆదుకోవాలని కోరుతున్ననెల్లూరు జనసేన నాయకులు

( మొదటి పేజీ తరువాయి )

పట్టుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మద్దతు ధరలు ప్రకటనలకే పరిమితం కాకుండా ఆ మద్దతు ధర రైతులకు అందేటట్టు, అలాగే నీట మునిగి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందేటట్లు దళారులు నుండి వారిని కాపాడాలని కోరారు. ప్రభుత్వం ధాన్యం కు మద్దతు ధర తెలిపినప్పటికీ ఒక్క గింజ కూడా కొనుగోలు చేయని పరిస్థితి, నెల్లూరు జిల్లాలో రెండో కారు పంట చేతికి వచ్చిన సందర్భంలో దళారులు తక్కువ రేటుకి ధాన్యం అడుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం మద్దతు ధర తెలిపినప్పటికీ రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు జరగలేదు. వెంటనే ధాన్యం కొనుగోలు జరిపి అన్నదాతను ఆదుకోండి అని అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి వున్నా కూడా కొనుగోలు చేయాలని జనసేన, బీజేపీ నాయకులు కోరారు. బీజేపీ, జనసేన నాయకులు సంయుక్తంగా కలిసి వీఆర్వో గారికి అభ్యర్థన పత్రం అందజేసి వివరించారు. అన్నదాతలకు అన్యాయం జరగకుండా జనసేన మరియు బీజేపీ కలిసి పోరాటం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. రైతుల వద్ద మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆత్మహత్యలే శరణ్యం అంటున్న రైతులను తక్షణమే ఆదుకోవాలని జనసేన పార్టీ తరఫునజనసేన నాయకుడు గునుకుల కిషోర్ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో, జనసేన జిల్లా నాయకులు కిషోర్ గునుకుల, శశాంక్, చిత్తూరు బాలాజీ, కోట బాలాజీ, బిజెపి నాయకులు సురేష్ రెడ్డి, ఇండ్ల రాఘవయ్య, ఆంజనేయ రెడ్డి, రామకృష్ణ గారు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### పాలన... రాజకీయపరమైన నిర్ణయాల్లో యువత పాత్ర తప్పకుండా ఉండాలి.

ప్రభుత్వం మనల్ని పట్టించుకోవట్లేదు అనే భావనను యువత వదిలి... అసలు ప్రభుత్వం ఏం చేస్తుందో యువత పట్టించుకోవడం మొదలు పెడితే కచ్చితంగా పాలనలో మార్పు మొదలవుతుందని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు చెప్పారు.

రాజకీయ వ్యవస్థలో మార్పు తెచ్చే సత్తా యువతకు ఉందన్నారు. వర్తమానంలో పాలనపరమైన, రాజకీయపరమైన నిర్ణయాల్లో యువత పాత్ర తప్పక ఉండాలని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో యువత భాగస్వామ్యం బలంగా ఉండాలన్నదే జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారి ఆకాంక్ష అని తెలిపారు. పాలసీల రూపకల్పనలో60 - 70 ఏళ్ల వారిని నియమిస్తే వారు యువతకు తగ్గ ఆలోచనలు ఇవ్వలేరు, యువతకు పాలసీ రూపకల్పనలో భాగం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, జనసేన యువతకు ప్రధాన భాగం ఇస్తుందన్నారు. ఐదేళ్లకోసారి ఓటు వేస్తే బాధ్యత అయిపోయినట్లే అని భావించకుండా ... వ్యవస్థల్లో జరగుతున్న అవినీతిని ప్రతిరోజు ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న కరోనా మహమ్మారి వల్ల అనుకోని మార్పులు సంభవిస్తున్నాయనీ, విద్య, ఉపాధి అంశాల్లో చోటు చేసుకొంటున్న మార్పులకు యువత ధైర్యం కోల్పోరాదని సూచించారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆత్మస్థైర్యంతో ఉంటే ఇంట్లో పెద్దవాళ్ళు కూడా ధైర్యంగా ఉంటారన్నారు. కోవిడ్ 19 సమయంలో ఎదురైన సవాళ్లు, వాటిని యువత ఎదుర్కొన్న తీరు, ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై ఆదివారం మధ్యాహ్నం 13 జిల్లాలకు చెందిన విద్యార్థులు, మెడికోలు, యువ వైద్యులతోపాటు యువత ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్జీవోల ప్రతినిధులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారితో వెబినార్ ద్వారా వివిధ అంశాలపై చర్చించారు. భీమిలి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డా.పంచకర్ల సందీప్ ఈ వెబినార్ కు నేతృత్వం వహించారు.

పలు సమస్యలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కరోనా కష్టకాలాన్ని అధిగమించడానికి యువత కీలక పాత్ర పోషిస్తున్నారు. లాక్డౌన్ సమయంలో ఇబ్బందుల్లో ఉన్నవారికి అండగా నిలిచి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వలస కూలీల ఆకలి తీర్చారు. కరోనాతో పోరాటం చేస్తున్న ఫ్రంట్ లైన్ వారియర్స్ అయిన డాక్టర్లు, పోలీసులు, పారిశుద్ధ్య కార్మికులకు పీపీఈ కిట్లు, శానిటైజర్లు, మాస్క్ లు పంపిణీ చేశారు. నిస్వార్థంగా, సేవాభావంతో పనిచేస్తున్న ఇలాంటి యువత భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగాలని కోరుకుంటున్నాను. శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు, జనసేన సిద్ధాంతాలను విద్యార్థులు, యువత ఆచరణలో చూపించారు.

రాజకీయాల్లో అవినీతి అనేది చాలా చిన్న పదంగా మారిపోయింది. రాజకీయాల్లోకి రావాలి కోట్లు వెనకేసుకోవాలి, రెండు మూడు లగ్జరీ కార్లు కొనాలి అనుకుంటున్నారే తప్ప ప్రజలకు సేవ చేద్దామని ఎవరూ అనుకోవడం లేదు. రాజకీయాలను కూడా ఒక కెరీర్ గా తీసుకుంటే తప్ప రాజకీయాల్లో మార్పు రాదు. జనసేన పార్టీ పరంగా కూడా రాష్ట్ర వ్యాప్తంగా మంచి యువతను గుర్తించి నాయకులుగా తయారు చేద్దామని నిర్ణయించుకున్నాం" అన్నారు. పవన్ కల్యాణ్ గారి ఆలోచనలు జాతీయ స్థాయిలో ప్రభావితం చేసే స్థాయిలో ఉంటాయి. ఇటీవల విద్యా విధానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలు, కామన్ ఎంట్రన్స్ టెస్ట్ అంశం ఆ కోవకు చెందినవే. జనసేన పార్టీ భగత్ సింగ్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వెబినార్ లో ఆంధ్రప్రదేశ్ తో పాటు ఇతర రాష్ట్రాల్లో విద్యాభ్యాసం చేస్తున్న తెలుగు విద్యార్థులు కలిపి సుమారు 200 మందికి పైగా పాల్గొన్నారు.

### రాజధాని రైతులకు వార్షిక కౌలు తక్షణమే చెల్లించాలి.

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన రైతులకు వార్షిక కౌలు చెల్లింపులో ప్రభుత్వం జాప్యం చేస్తున్న తీరు భావ్యం కాదు. ఒప్పందం ప్రకారం - భూమి ఇచ్చిన ప్రతి రైతుకీ ఏప్రిల్ మాసంలో వార్షిక కౌలు చెల్లించాలి. ఒప్పందంలోని నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం గత యేడాది కూడా ఉల్లంఘించి ఆలస్యంగా ఇచ్చింది. వరుసగా రెండో యేడాది కూడా కౌలు చెల్లింపు జాప్యం చేస్తూ... ఆ సొమ్ములు వస్తాయో రావో అనే ఆందోళనలోకి రైతాంగాన్ని నెట్టేసింది. 28వేల మందికిపైగా రైతులు తమ భూములను రాజధాని కోసం ఇచ్చారు. వీరికి ఈ యేడాది రూ.189.7 కోట్లు కౌలుగా చెల్లించాల్సి ఉంది. ఎకరాకీ ప్రతి ఏటా రూ.3 వేలు మెట్టకీ, రూ.5 వేలు పెంచాల్సి ఉంది. సి.ఆర్.డి.ఏ. రైతులతో చేసుకొన్న ఒప్పందాన్ని గౌరవించాలి. కరోనా కష్ట సమయంలో సకాలంలో కౌలు చెల్లించాలని రైతులు అధికారులను కోరారు. జనసేన పార్టీ కూడా రైతుల పక్షాన కౌలు సకాలంలో ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. జూన్ 21వ తేదీన కౌలు విడుదల చేస్తున్నట్లు రెండు జీవోలను జారీ చేసినా ఏ రైతు ఖాతాలోకీ కౌలు మొత్తం రాలేదు. ఆ జీవోలు వచ్చి రెండు నెలలు దాటినా సాంకేతిక కారణాలు చూపిస్తూ ఆ సొమ్ము చెల్లించకపోవడం రైతులను క్షోభకు గురి చేయడమే అవుతుంది. తమ ప్రాంతంలో రాజధాని నిలుపుకోవడం కోసం 250 రోజులకి పైబడి రైతులు పోరాటం చేస్తున్నారు. ఆ రైతులకు న్యాయం చేయాల్సిన తరుణంలో వార్షిక కౌలు కూడా చెల్లించకుండా జాప్యం చేయడం ఒప్పందం ఉల్లంఘనే అవుతుంది. ఆ కౌలు మొత్తం అడిగేందుకు సి.ఆర్.డి.ఏ. కార్యాలయానికి వెళ్ళిన 180 మంది రైతులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని ఖండిస్తున్నాను. తమకు న్యాయంగా రావాల్సిన కౌలు అడిగిన రైతులను అరెస్ట్ చేసిన తీరు గర్హనీయం. తక్షణమే రైతులకు రావాల్సిన కౌలు ఇచ్చి ఒప్పందాన్ని గౌరవించాలి.

### జనసేన, బీజేపీ కార్యకర్తలపై హత్యాయత్నం చేసిన వైసీపీ నాయకుడిని అరెస్ట్ చేయరా?

ప్రజా గళం వినిపిస్తూ, బాధితులకు బాసటగా నిలబడటమే జనసేన విధానం. ఆ విధంగా పని చేస్తున్న జనసేన శ్రేణులపై అధికార పక్షం దాడులకు తెగబడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అప్రజాస్వామికం. విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గంలోని నిడిగట్టు పంచాయతీ నేరెళ్ళవలసకు చెందిన జనసేన కార్యకర్త శ్రీ మూగి ప్రసాద్, బీజేపీ కార్యకర్త శ్రీ మూగి శ్రీనివాస్ లపై వైసీపీ నాయకుడు ఊళ్ళ చిన్నా హత్యాయత్నానికి పాల్పడ్డారు. బాధితులు తీవ్ర గాయాలతో కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు. జనసేన నాయకులు ఆ ఇద్దరి పరిస్థితిని నా దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఘటన విషయంలో భీమిలి పోలీసులు అనుసరిస్తున్న విధానం, కేసులు నమోదు చేసిన తీరు అన్యాయంగా ఉంది. హత్య చేసేందుకు ప్రయత్నించిన అధికార పక్ష నేతను అరెస్ట్ చేయకుండా, బాధితుల పక్షాన నిలిచినవారిని రాత్రికి రాత్రి అరెస్ట్ చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆ ప్రాంతం వాలంటీర్ గా పని చేస్తున్న వివాహితపై అధికార వైసీపీ నాయకుడు లైంగిక వేధింపులకు పాల్పడితే మందలించినందుకు శ్రీ మూగి ప్రసాద్, శ్రీ మూగి శ్రీనివాస్ లపై కత్తితో దాడికి తెగబడ్డారని జనసేన నాయకులు తెలిపారు.

వాలంటీర్ పై లైంగిక వేధింపులకు పాల్పడ్డ వ్యక్తిపై నిర్భయ కేసు నమోదు చేయాలి. మహిళలను కాపాడతామని వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన దిశ చట్టం ఏమైంది? నడిరోడ్డుపై హత్యయత్నానికి పాల్పడ్డ వ్యక్తిని అరెస్ట్ చేయకుండా ఉండటం వెనక ఎవరి ఒత్తిళ్ళు ఉన్నాయో భీమిలి ప్రాంత ప్రజలకు అర్థం అవుతోంది. పోలీసులు చట్టానికి బద్ధులై విధులు నిర్వర్తిస్తూ, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. అందుకు భిన్నంగా అధికార పక్షం కోసమే పని చేస్తామంటే న్యాయస్థానాల ద్వారా చట్టాన్ని పరిరక్షించుకుంటాం. కొద్ది వారాల కిందటే విజయనగరంలో బీజేపీ నాయకుడిపై అధికార పక్ష గూండాలు హత్యాయత్నానికి తెగబడ్డారు. ఇప్పుడు భీమిలి నియోజకవర్గం పరిధిలో జనసేన, బీజేపీ కార్యకర్తలపై హత్యాయత్నానికి దిగారు. రాష్ట్ర డీజీపీ తక్షణం స్పందించి నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేసి లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఘటన, హత్యాయత్నంపై కేసులు నమోదు చేయాలి.

### కౌంటర్ దాఖలుపై నేతలతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు సమాలోచనలు

రాజధాని తరలింపు వాజ్యంలో కౌంటర్ ధాఖలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అన్ని రాజకీయ పక్షాలకు అవకాశం ఇచ్చిన నేపథ్యంలో పార్టీ నేతల మనోగతం తెలుసుకోవాలని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిర్ణయించారు. అయితే కోర్టు ఆదేశాలు ఇంకా అందవలసి ఉంది. ఈలోగానే పార్టీ నేతల అభిప్రాయం తెలుసుకోవాలి అనుకున్నారు. గౌరవ హైకోర్టు ఈ వాజ్యాలలో కౌంటర్ ధాఖలు చేయాలని సూచించింది. కౌంటర్ ధాఖలు చేస్తాం. ఈ కేసులో తుది వరకూ బాధ్యతగా నిలబడతాము అని జనసేన నాయకులు అన్నారు.

### జనసైనిక్ పంచ్

#### జనసైనికుల పవర్ పంచ్

» ఒకప్పుడు పవన్ కళ్యాణ్ గారి పుట్టిన రోజు అంటే సైలెన్సర్ లేని బండ్లతో సౌండ్ చేసేవాళ్ళు.. ఇప్పుడు వెంటిలేటర్ & ఆక్సిజన్ సిలిండర్స్ దానము చేసేలా మార్పు తెచ్చారు.

» 50 మిలియన్ల ట్వీట్స్ వేయగలం, ఒకేరోజు 50 లక్షల సేవాదానం చేయగలం, రేపటి రోజున 50 శాతం ఓట్లు కూడా సాధించి మీ ముందు నిలబడగలం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని తరలింపునకు సంబంధించి రాష్ట్ర హైకోర్టులో ఉన్న వ్యాజ్యాలలో కౌంటర్ ధాఖలు చేయాలని జనసేన పార్టీ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర హైకోర్టు రాజకీయ పార్టీలకు కౌంటర్ ధాఖలు చేయాలని భావిస్తే మూడు వారాల్లోగా వేయాలని సూచించింది. వైసీపీ, టీడీపీ పార్టీలు తమ ఆధిపత్య ప్రదర్శనకు రాజధాని అమరావతిని బలి చేస్తున్నారు. ఒక నూతన రాజధానిని నిర్మించుకొనే సదావకాశాన్ని, విలువైన సమయాన్ని ఈ పార్టీలు వృధా చేస్తున్నాయి. మన జనసేన పార్టీ మాత్రమే తొలి నుంచి ఒకే అభిప్రాయాన్ని బలంగా స్పష్టంగా చెబుతూ వస్తోంది. మన పార్టీ ధర్మం పక్షాన నిలుస్తుందని ప్రజలు అర్థం చేసుకున్నారు. పర్యావరణహితమైన సహజ రాజధాని నిర్మితం కావాలని జనసేన నాయకులు అన్నారు.

### నిందితులతో జనసేనకు సంబంధం లేదు

విశాఖపట్నంలో జిల్లా పెందుర్తిలో శిరోముండం కేసులో ప్రధాన నిందితుడు జనసేన అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అభిమాని అని, జనసేన పార్టీలో ఉన్నారని చేస్తున్న అసత్య, అసందర్భపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన సంఘటనలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి పేరును తీసుకురావడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నాం. నిందితులు జనసేన పార్టీలో కనీసం సభ్యులు కూడా కారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్యాయానికి కొమ్ము కాసే వ్యక్తి కాదని ప్రతి ఒక్కరికీ తెలుసు. అన్యాయం ఎక్కడా జరిగినా జనసేన వ్యతిరేఖిస్తుంది. బాధితులకు బాసటగా నిలుస్తుంది. ఈ మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ లో దళితులపై జరిగిన ఆకృత్యాలపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు బలంగా స్పందించిన విషయాన్ని ప్రజలు మరచిపోలేదన్న సంగతిని దుష్ప్రచారకులు గుర్తించుకోవాలి. శ్రీ పవన్ కళ్యాణ్ గారు లక్షలాది మంది అభిమానులు కల సుప్రసిద్ధ హీరో. నిందితుడు ఆయన అభిమాని అయినంత మాత్రాన ఇటువంటి దురదృష్టకర సంఘటనలో ఆయన పేరు తీసుకురావడం గర్హనీయం. ఈ కేసులో తగిన విచారణ జరిపి దోషులను చట్టపంగా శిక్షించాలని జనసేన కోరుతోంది. ప్రమేయం లేని విషయాలలో పార్టీ గాని లేదా పార్టీ అధ్యక్షులు, నాయకుల పేర్లను ప్రస్తావించిన పక్షంలో న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి టి. శివశంకర్ గారు తెలియజేశారు.

## ప్రత్యేకం

# నేటి రాజకీయ వ్యవస్థలో ప్రజల పాత్ర ఎంత ? ఏమిటి ??




ఈరోజు మనం మన జీవితాల్ని, మన బతుకుల్ని మన భవితని, రాబోయే తరాల భవిష్యత్ ని ప్రభావితం మాత్రమే కాదు శాసించే రాజకీయ వ్యవస్థ గురించి సామాన్య ప్రజలుగా మాట్లాడుకుందాం. ఇక్కడ ప్రజలు అంటే నేను, మీరూ, మనమే.. రాజకీయ వ్యవస్థ అంటే మన చేత, మన కోసం మన అందరి అవసరాలు తీర్చడానికి ఎన్నుకోబడిన ఒక వ్యవస్థ. దానికి మనం పెట్టుకున్న పేరే ప్రజాస్వామ్యం.

**మరి ఈ ప్రజాస్వామ్యంలో ప్రజల పాత్ర ఎంత? పేరులోనేనా ప్రజస్వామ్యం? పేరుకేనా ప్రజస్వామ్యం ?**

మన సమస్యలు తీర్చడానికి, మన ఇబ్బందులు తొలగించడానికి, మనం పన్నులు కట్టి ఆ పన్నుల ద్వారా అభివృద్ధి చేయమని, మన జీవన విధానాల్ని మెరుగు పర్చమని మన ప్రతినిధులుగా కొందరిని ఎన్నుకొని వారికి మన చెమట కష్టం నుండే జీతాలు ఇస్తూ ఒక నిర్దిష్టమైన కాల పరిమితి విధించి బాధ్యత అప్పజెప్పితే, పదవి ఇచ్చిన వాళ్ళ పైనే ప్రతాపం చూపిస్తున్నారు. కనీస పట్టింపు లేకుండా ఆ అధికారమే శాశ్వతం అనే భ్రమలో బతికేస్తున్నారు. పదవిలోకి వచ్చాక ఈ ప్రజలకి మేము జవాబుదారీ కాము, మమ్మల్ని ప్రశ్నించే స్థాయి, అర్హత ఎవరికీ లేదు అనే ఆలోచనా విధానంలోకి వెళ్ళిపోయారు నాయకులు. ప్రజల్ని బలహీనులుగా, అశక్తులుగా, నిసహాయులుగా చేసుందుకు వారి అధికారాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రజల పక్షాన నిలిచే వ్యవస్థల్ని అంగ బలం, అర్థ బలంతో హై జాక్ చేసేస్తున్నారు. ఆ నాయకుల తాలూకా అసమర్థత, అవినీతి, అక్రమాలు, చేతకాని తనం ప్రజలకి తెలియకుండా ఉండేందుకు. ప్రజల నుండి వచ్చే ప్రశ్నలు, నిరసన, వ్యతిరేకత అణచివేసేందుకు పత్రికల్ని, వార్తా మాధ్యమాల్ని చెప్పు చేతల్లో పెట్టుకుంటున్నారు. వ్యక్తులుగా ఒక్కరూ వెళ్ళి ఆ నాయకుల్ని ఇదేమని ప్రశ్నించే సాహసం ఎవరమూ చేయలేము. ఎందుకంటే వారెంతటికి తెగిస్తారో మనకి తెలుసు, వ్యవస్థలుగా పౌర సమాజం తరఫున ఎవరైనా గొంతెత్తితే వారిని భయభ్రాంతులకి గురి చేసి సామ, దాన, భేధ దండోపాయాలు ప్రయోగించి వారి నోళ్ళు మూయిస్తున్నారు. అధికారం వల్ల వచ్చిన అహంకారం వల్ల వాళ్ళు ఇచ్చిన హామీల గురించి గుర్తు చేస్తే మండి పడుతున్నారు. ప్రశ్నించే తత్వాన్ని అణచివేస్తున్నారు. ప్రజలుగా ఓటేయడం వరకే మన పరిమితి అని. మన పరిధి కేవలం వీళ్ళకి పదవులు కట్టబెట్టడం వరకే అని నిర్దిష్టం చేసేస్తున్నారు మనల్ని. అయిదేళ్లకొసారి, ఓట్లు అడిగేందుకు మెమోస్తాం, మోసగిస్తాం, మయామాటలు, కట్టు కథలు, అరచేతిలో వైకుంటం చూపిస్తాం. అవన్నీ నమ్మేసి ఓట్లు వేయండి చాలు. పదవొచ్చాక మళ్ళీ మేము మా పనిలో పడిపోతాము, ఐదేళ్లు విలాసాలు, భోగాలు, సకల సుఖాలు అనుభవిస్తాము, మీ గతి ఏమైపోయినా మాకక్కర్లేదు, మళ్ళీ ఎన్నికలొస్తే నమ్మించెంధుకు మరో కట్టు కథ చెబుతాం అనే ధోరణిలో స్థిరపడిపోయారు నాయకులు. వీళ్ళకి పదవి ఇచ్చే సాధనాలుగ మాత్రమే మనల్ని, అంటే ప్రజల్ని చూస్తున్నారే తప్ప, ఆ ప్రజలకి ఒక హక్కు ఉంటుంది, వారికి మనం జవాబుదారీగా ఉండాలి, మన పదవి, మన అధికారం కేవలం ఆ ప్రజలిచ్చిన అవకాశమే తప్ప మరోటి కాదు అనే కనీస విచక్షణ కూడా లేకుండా పోయింది ఈ నాయకులకి. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ నాయకులు మనల్ని మనుషులుగా కూడా ఏనాడూ పరిగణించరు.

ఓట్లు వేస్తే ఓటర్లం – ఆ ఒక్క రోజుకే ఏక్ దీన్
కా సుల్తాన్లమ్ మనం
వీళ్ళ సభలకి వస్తే జనాలం
ప్రశ్నిస్తే వ్యతిరేకులం
ఎదురిస్తే విద్రోహులం
బలి అయితే బాధితులం
చస్తే శవాలం

మరి మనల్ని అసలు మనుషులుగా చూసేదేప్పుడు ?? మనకి భాద్యతగా మనకి జవాబుదారీగా ఉండేదేపుడు?? వీళ్ళేమో దిగొచ్చినట్లుగా భావిస్తారు... మనల్నేమో మనుషులుగా కూడా గుర్తించరు. వీళ్ళు మనల్ని పురుగుల కంటే హీనంగా చూస్తారు... మనం వీళ్ళని దేవుళ్లుగా కొలవాలని ఆశిస్తారు. ఆ స్థాయిలో ఉంటుంది వీరికి అధికార దురహంకారం. మరి ప్రజలుగా మనం ఏం చేయగలం? నిజంగానే మనం సామాన్యులం, పైసా, పేరు, పరపతి, పరిచయాలూ ఏవీ లేని నిస్సాహాయులం, అశక్తులం, రోజూ ఒక యుద్ధం చేస్తే తప్ప మన కడుపు నిండదు. మన బతుకుల్ని మనం చూసుకునే సరికే రోజు గడిచిపోతుంది. అదే అదునుగా ఈ రాజకీయ నాయకులు మన నడ్డి విరుస్తున్నారు. మరి ఎలా ? రోడ్లెక్కి నిరసనలు చేయలేం. రోజులకి రోజులు దీక్షలు చేయలేం, అన్నీ వదులుకొని ప్రత్యక్ష పోరాటంలోకి దిగలేం, నేరుగా వీళ్లతో తలపడలేము ?? మరి ఎలా?? ఇలానే భరిస్తూ ఉంటే వాళ్ళు కూడా అలానే బాదేస్తూ ఉంటారు, భాదిస్తూ ఉంటారు... ఎలా మరి ?? భరించే సహనమూ లేదు. ఎదురు తిరిగే సామర్థ్యమూ లేదు.. ఎలా మరి ??

మన చిన్నప్పుడు చదువుకున్నాం.

బలవంతుడ నాకేమని
పలువురితో నిగ్రహించి పలుకుట మేలా
బలవంతమైన సర్పము
చలిచీమల చేత జిక్కి చావదె సుమతీ!

మనం కూడా చీమల్లాంటి వాళ్ళమే, కష్టపడి గూడు కట్టుకుంటే ఈ పాములొచ్చి చేరాయి. ఒక్కళ్లుగా మనం ఏదీ చేయలేము.. అదే సమూహంగా అయితే సాధించగలం. మనం ఇందాక అనుకున్నట్టు ఉద్యమాలూ, పోరాటాలు చేయాల్సిన పని లేదు...మార్పుని మన ఇంటి నుండే మొదలు పెడదాం. “Lets Discuss Politics, Lets Debate Politics”. రాజకీయం అంటే అదేదో మనకి సంబంధం లేనిది అనే అపోహ నుండి బయటకొద్దాం. రాజకీయాల పైన అవగాహన పెంచుకుందాం, అదేమీ రాకెట్ సైన్స్ కాదూ, ఆర్గానిక్ కెమిస్ట్రీ అంత కష్టతరమైనదీ కాదు. మన బతుకుల్ని శాసించే వ్యవస్థ గురించి మనం తెలుసుకోకపోతే ఎలా? మన ఇంట్లోనే మనకి కుదిరినప్పుడు రాజకీయాల్ని చర్చిద్దాం. టీవీల్లో ఈ రాజకీయ నాయకులు అది చేశాం ఇది చేశాం అని డాంబికాలు పలుకుతుంటే వాస్తవాలు ఏమిటో తెలిపేలా చేద్దాం. ఎప్పటి నుండో ఈ సంప్రదాయ రాజకీయ పార్టీల, నాయకుల ప్రభావంలో ఉన్న మన తల్లిదండ్రులకి ఆ నాయకులు ఎలాంటి దుస్థితిలో మనల్ని ఉంచారో, ఆధారాలతో తెలిసేలా చేద్దాం. మన ఇంట్లో వాళ్ళతో అంత ఫ్రీ గా మాట్లాడలేం ఇలాంటి విషయాలూ అనుకుంటే, మన సన్నిహితులతో, స్నేహితులతో నింపాదిగా చర్చిద్దాం, ఆ స్నేహ బంధం చెడిపోకుండా. మనమేమీ వాళ్ళు అభిమానించే నాయకుడ్ని దూషించే పనీ లేదు. ఉండాల్సింది ఎలా & ఎలా ఉంటుంది, జరగాల్సిన విధానం ఏమిటి? జరుగుతుంది ఏమిటి? చెప్పిందేమీటీ? చేస్తుందేమిటీ? అని మంచి చెడూ వాళ్ళ ముందు పెడితే సరిపోతుంది. ఈ ప్రయత్నం ఒక ప్రక్రియగా చేస్తూ వెళితే ముందు అవహేళనలూ, అవమానాలూ ఉన్నా చివరికి ఆలోచన రేకెత్తిస్తుంది, ఆ ఆలోచన మార్పు దిశగా పయనిస్తుంది. అలా ఒక్కొక్కరం మన కుటుంబాలని ఆలోచించేలా చేయగలిగితే ఈ రాజకీయ వ్యవస్థలో మార్పు తప్పక వస్తుంది. ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెరిగే కొద్దీ నాయకుల్లో భయం, బాధ్యత రెండూ పెరుగుతాయి.

ఆ దిశగా ప్రయత్నం మొదలు పెడదాం. ఇప్పటికే మొదలు పెట్టిన వారికి కృతజ్ఞతలు..

మొదలు పెట్టాల్సిన వారికి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను...

by
@TylerDurden_
@EstrellaDePoder
( Twitter )

మీరు ఈ ఆర్టికల్ ను వాయిస్ ద్వారా వినాలి అనుకుంటే ఈ కింది యూట్యూబ్ ఛానెల్ లో చూడవచ్చు.
www.youtube.com/AmigoTube

## జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా జనసైనికుడు రాసిన పదమాలిక

సినీ నట జీవితం లో
శిఖరాలు అధిరోహించి
అమూల్యమైన
అఖండ అభిమానులని
తన సొంతం చేసుకున్న అసాధారణ వ్యక్తి
నటుడే కానీ నాయకుడయ్యాడు
జనం కోసం నిజాయితీ గా నిలబడే
సేనాని అయ్యాడు
ఐదేళ్ల పదవి కోసం పాకులాడే
రాజకీయ చదరంగం లో
పాతికేళ్ల భవిష్యత్తు ని
యువత కోసం ఆలోచించిన ఏకైక
నాయకుడి గా మిగిలాడు
ఎవరికి ఏ కష్టమైనా
నేనున్నా అంటాడు
మాటలతో సరిపెట్టే వ్యక్తి కాదు
న్యాయం జరిగేంత వరకు
పోరాడే నాయకుడు నా సేనాని
ఉద్దానానికి ఊపిరి పోసినా
సుగాలి కోసం పోరాటం చేసినా
కార్మికుల కోసం కవాతు నడిచినా
వినిపించే మాట ఈ సేనాని
యువత సైన్యం గా మారితే
సాయం అంటే సైనికులే గుర్తొస్తే
సేనానే న్యాయం చూపిస్తే
గెలుపంటే అదే కదా
మరి ఓడిపోవడం ఏంటి
లక్షలాది అభిమానులని
సైనికులుగా మార్చి
సేవ అంటే జనసేన అని
గుర్తు చేసిన సేనాని
కరోనా ఉద్ధృతి ,
పేదవాడి కడుపు నిండని సమయం
సొంత గూటికి ఎలా చేరాలో
తెలియని అభాగ్య ప్రజానీకం
నిత్యావసర వస్తువులు అందించే స్థాయి నుంచి
విదేశాల్లో చిక్కుకున్న తోటివారిని
స్వదేశానికి తీసుకు రాగలిగిన
స్థానానికి చేరిన యువత -జనసేన
నాకు తెలిసిన పవన్ కళ్యాణ్
నేను చూసిన నాయకుడు
మనం చూసిన పవర్ స్టార్
కేక్ కట్టింగ్స్ , పెద్ద పెద్ద కటౌట్స్
సైలెన్సర్ లేని బైక్స్
వీధుల్లో రచ్చ చేసే
అభిమానుల నుండి
పండు ముసలి వరకూ
ఆయన పోరాడే సాయం కోసం చూస్తున్నా
అతనే సేనాని...జన సేనాని
జై జనసేన ..జైహింద్

అతని స్థాయి వేరు , స్థానం వేరు

By
సందీప్ మణిపాత్రుని
ట్విట్టర్ ఐడి : @patnaikU

## జనసేన హెల్పింగ్ హ్యాండ్స్ - కువైట్ వారి ఆధ్వర్యంలో జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు సందర్భంగా 35 రోజుల సేవా కార్యక్రమాలు

న్యూస్ ( జనస్వరం ) : జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను జనసేన హెల్పింగ్ హ్యాండ్స్ - కువైట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగారపు చంద్రశేఖర్, కంచన శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో 35 రోజుల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**23 వ రోజు ( 23 ఆగష్టు ) :**

పెండ్లిమర్రి మండలం ఎస్సీ కాలనీ కి సంబంధించిన సుంకమ్మ అనే చూపు లేని నిరుపేద మహిళలకు కుటుంబానికి మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.



**24 వ రోజు ( 24 ఆగష్టు ) :**

క్యాన్సర్ తో బాధపడుతున్న 6 సంవత్సరాల బాలుడు రామ్ చరణ్ బాబు కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం మరియు మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు.



**25 వ రోజు ( 25 ఆగష్టు ) :**

కమలాపురం నియోజకవర్గం చెన్నూరు మండలం లోని ఏ దిక్కు లేని నిరుపేద వృద్ధురాలికి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు.



**26 వ రోజు ( 26 ఆగష్టు ) :**

చాపాడు మండలం లోని అవధూత కాశి నాయన వృద్ధాశ్రమం నందు వృద్ధుల అవసరాల నిమిత్తం దుప్పట్లు బట్టలు ఫ్యాన్లులను పంపిణీ చేయడం జరిగింది.



**27 వ రోజు ( 27 ఆగష్టు ) :**

జనసేనాని జన్మదినోత్సవ వారోత్సవాల సందర్భంగా తిరుపతి లోని రుయా ఆసుపత్రిలో 20 ఆక్సిజన్ సిలెండర్స్ ఇవ్వడం జరిగింది.



**28 వ రోజు ( 28 ఆగష్టు ) :**

మునెమ్మ, బాలమ్మ, అనే ఇద్దరు నిరుపేద మహిళ కుటుంబాలకు మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.



**29 వ రోజు ( 29 ఆగష్టు ) :**

పోలియో వ్యాధితో బాధపడుతున్న సుధాకర్ కుటుంబానికి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు.



## యువ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ ను అందించిన దేవు మధు వీరేష్




కాకినాడ ( జనస్వరం ) : కాకినాడలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో, కాకినాడ నగరంలో వివిధ క్రీడలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పేద క్రీడాకారులకు క్రీడా సామగ్రి బహుకరించి, వారి ప్రతిభను ప్రోత్సహించిన జనసేన నాయకులు దేవు మధు వీరేష్ గారు. మధు వీరేష్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద క్రీడాకారులను గుర్తించి వారికి సరియైన ప్రోత్సాహకం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అనాధ శవానికి దహన సంస్కారాలు చేసి మానవత్వాన్ని చాటుకున్న జనసైనికులు



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం ప్రకాష్ నగర్ జివిఎంసి స్కూల్ వద్ద ఓ మానసిక వికలాంగురాలు అయిన వృద్ధురాలు మృత్యువాత పడ్డారు. ఆమెకు దహన సంస్కారాలు నిర్వహించేందుకు సైతం ఎవరూ ముందుకు రాలేదు. విషయం తెలుసుకున్న స్థానిక జనసైనికులు ఆమెకు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. వృద్ధురాలికి జనసైనికులే ఆ నలుగురై పాడె మోసి, అంత్యక్రియలు చేయడం పట్ల సర్వత్ర ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## జనసేనాని జన్మదిన వారోత్సవాల భాగంగా కూలీ హమాలీలకు బట్టలు పంపిణీ చేసిన జనసైనికులు



కడప ( జనస్వరం ) : జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి పుట్టిన రోజు వారోత్సవాల్లో భాగంగా జనసేన నాయకులు శ్రీరుషి, శ్రీగుగ్గిల్ల నాగార్జున, శ్రీ నేతీరాచయ్య, శ్రీ అంజి, శ్రీ వెంకట సుబ్బయ్యగార్ల ఆధ్వర్యంలో కడప పాత మార్కెట్లో నిత్యం కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించే హమాలీలకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం చేయడం ఆనందగా ఉంది అన్నారు హమాలీలు. జనసైనికులు చేస్తున్న ఈ కార్యక్రమం జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదినోత్సవ సందర్భంగా చేయడం, మాకు కొత్త బట్టలు అందించడం మాకు ఒక పండుగలా ఉందని హమాలీలు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కడప జిల్లా జనసేన సేవాదళ్ కో-ఆర్డినేటర్ శ్రీ పంద్రా రంజిత్ కుమార్ గారు పాల్గోని ఆయన చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో నరసింహ సాంబ, అతికారి నాగేంద్ర, వంశీకృష్ణ, గంగాధర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన జగ్గయ్యపేట జనసైనికులు




జగ్గయ్యపేట ( జనస్వరం ) : జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా జగ్గయ్యపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కాకని నగర్ ఏరియా లో గల పిల్లలకి నోటు పుస్తకాలు, పాడ్స్ పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అధ్యక్షుల వారి జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలు ద్వారా కరోనా నిబంధనలు పాటిస్తూ చేస్తున్నామని అందులో భాగంగానే ఇవాళ ఆయన జన్మదిన వారోత్సవాలని చిన్న పిల్లలతో మొదలు పెట్టటం చాలా సంతోషకరం గా ఉందని వారు తెలిపారు. ఠశాలలు మొదలైన తరువాత వారి చదువు నిమిత్తం పాఠ్య పుస్తకాల కొరకు కొంత మేర సహాయం చేయటం జరిగిందని, నోటు పుస్తకాలు పంపిణీ జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫ్, తరుణ్, త్రిశాంత్, నాగ, తదితరులు పాల్గొన్నారు.

జన స్వరం
అక్షరమే ఆయుధం ✍
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl